**అనుబంధం 'A'**

**భారతీయ రిజర్వ్ బ్యాంక్ నిర్వహిస్తున్న**

**ఇంటర్-బ్యాంక్ హిందీ వ్యాస రచన పోటీ – నిబంధనలు**

1. ఈ పోటీ, ప్రభుత్వ బ్యాంకులు (వారిచే నిర్వహించబడుతున్న ప్రాం తీయ గ్రామీణ బ్యాంకులతో సహా), ప్రభుత్వ ఆర్థిక సంస్థలు, భారతీయ రిజర్వ్ బ్యాంకులలో పనిచేస్తున్న అందరు అధికారులు/ఉద్యోగుల కొరకు. **రాజ్‌భాషా అధికారులు, అనువాదకులు ఈ పోటీలో పాల్గొనరాదు.**
2. వ్యాసం 3000-4000 పదాలు మించరాదు. ఈ పరిమితి పాటించబడుతుంది. ఈ పరిమితిని ఉల్లంఘించిన అభ్యర్థులు పోటీలో అనర్హులుగా పరిగణించబడతారు.
3. వ్యాసం హిందీలో క్వార్టో సైజ్ కాగితంపై ఒకేవైపు టైప్ చేయబడి ఉండాలి. చేతితో వ్రాసిన వ్యాసాలుకూడా, అవి చదవడానికి వీలుగా స్పష్టంగా వ్రాసి ఉంటే స్వీకరించబడతాయి.
4. పోటీ మాతృభాష అనుసారంగా (i) హిందీ భాష వారికి (ii) మరాఠీ, పంజాబీ, మరియు గుజరాతీ భాషలవారికి (iii) ముందు తెలిపిన (i), (ii) వర్గాలను మినహాయించి ఇతర భాషలు మాట్లడేవారికి, వేరువేరుగా నిర్వహించబడుతుంది. **పాల్గొనే వారు, వారి ఇష్టానుసారం, పైన మూడు విషయాల్లో ఏదేని ఒక దానిపై వ్యాసం పంపవచ్చు.** ప్రతీ వర్గంలోనూ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇవ్వబడతాయి.
5. **దయచేసి, హిందీలో వ్రాసిన వ్యాసాలే స్వీకరించబడతాయని గుర్తుంచుకోండి.**
6. ప్రథమ బహుమతి ₹ 11,000; ద్వితీయ బహుమతి ₹ 7,000; తృతీయ బహుమతి ₹ 5,000.
7. పోటీ ఫలితాలు బ్యాంక్ యొక్క ప్రధాన కార్యాలయానికి మాత్రమే తెలియచేయబడతాయి. వారు వారి ఉద్యోగులందరికి ఫలితాలు తెలియబరచాలి. విజేతలకు మాత్రం వ్యక్తిగతంగా తెలియజేయబడుతుంది.
8. **పాల్గొనేవారు, వారి బ్యాంక్ ద్వారా, జతచేసిన ఫార్మ్‌లో, వారి మాతృభాష తెలియచేస్తూ, వ్యాసం వారి స్వంతమనీ, ఇతర ప్రచురణలకు, పోటీలకు పంపలేదని ప్రమాణపత్రం సమర్పించాలి.**
9. **వ్యాసంలో ఎక్కడా వారి పేరుగాని, చిరునామా గానీ వ్రాయరాదు. రాసినచో వారి ఎంట్రీ స్వీకరించబడదు.**

10. వ్యాసంలో కొటేషన్‌లు ఉదహరించినట్లయితే, వాటి రచయిత పేరు తెలియచెయ్యడం అవసరం.
11. **వరుసగా మూడు సార్లు బహుమతి అందుకొన్న వ్యక్తులకు, నాలుగవసారి బహుమతి కాకుండా, ఒక విశేషమైన యోగ్యతాపత్రం జారీచేయబడుతుంది.** ఐదవ సంవత్సరం నుండి వారు పోటీలో బహుమతి పొందడానికి అర్హులౌతారు.
12. పోటీకి సంబంధించి రిజర్వ్ బ్యాంక్‌దే తుది నిర్ణయం, పాల్గొనేవారు దానికి బద్ధులై ఉండవలెను.
13. వ్యాసాలు పంపడానికి ఆఖరు తేదీ **నవంబర్ 30, 2016 (బుధవారం)**
14. పోటీలో పాల్గొనే అధికారులు, ఉద్యోగులు వారి వ్యాసాలను, వారి కార్యాలయ ముఖ్య అధికారి ధృవీకరణతోబాటు ఈ క్రింది చిరునామాకు పంపవలెను:

**జనరల్ మానేజర్**

**భారతీయ రిజర్వ్ బ్యాంక్**

**రాజ్‌భాషా విభాగ్, కేంద్రీయ కార్యాలయము,**

**సి 9, 2 వ అంతస్తు, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్**

**బాంద్రా (ఈస్ట్), ముంబై -400 051**

15. విజేతలకు రిజర్వ్ బ్యాంక్ వార్షిక రాజ్‌భాషా బహుమతుల వితరణ ఉత్సవంలో బహుమతులు అందచేయబడతాయి. **ఉత్సవానికి హాజరైన విజేతలు వారి బ్యాంకులచే, డ్యూటీలో ఉన్నట్లుగా పరిగణించబడతారు.**
16. బహుమతులు గెలిచిన వ్యాసాలపై రిజర్వ్ బ్యాంక్ సర్వ హక్కులు కలిగి ఉంటుంది. **బహుమతి గ్రహీతలు, ఆ వ్యాసాలను ఇతరత్రా ప్రచురింపరాదు.**